సాక్షి
బాపట్ల
గురువారం । 20 । ఏప్రిల్ । 2023



నిత్యాన్నదానానికి రూ. లక్ష విరాళం


ఇంద్రకీలాద్రి: దుర్గమ్మ సన్నిధిలో నిత్యాన్నదానానికి విజయవాడ ఎన్టీఆర్ కాలనీకి చెందిన పి. పరమేశ్వరరావు కుటుంబం రూ. 1,01,116 విరాళాన్ని అందజేసింది.



నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్ యార్డులో బుధవారం క్వింటా నిమ్మ కాయలు కనిష్ట ధర రూ. 4,200, గరిష్ట ధర రూ. 7,000, మోడల్ ధర రూ. 5,400 వరకు పలికింది.

తొమ్మిది కరోనా కేసులు



గుంటూరు మెడికల్: జిల్లా వ్యాప్తంగా బుధవారం తొమ్మిది కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. లాంలో ఐదు, గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్డులో మూడు, బ్రాడీపేటలో ఒకటి చొప్పన కేసులు వచ్చాయి. జిల్లాలో ఎక్కడా కరోనా మరణాలు సంభవించలేదు.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (గురు)	సహర్ (శుక్ర)
బాపట్ల	6:29	4:31
గుంటూరు	6:29	4:31
నరసరావుపేట	6:31	4:29

న్యూస్‌రీల్

మిర్చి యార్డులో భారీగా అమ్మకాలు



కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు బుధవారం 1,15,059 మిర్చి బస్తాలు వచ్చాయి. గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 1,19,009 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.9,000 నుంచి రూ.24,000 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగి, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.9,000 నుంచి రూ.25,000 వరకు పలికింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.12,500 వరకు ధర లభించింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 91,234 బస్తాలు మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

సాగర్ నీటిమట్టం



విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం బుధవారం 524.50 అడుగుల వద్ద ఉంది. ఇది 157.6100 టీఎంసీలకు సమానం. సాగర్ జలాశయం నుంచి కుడి కాలువకి 5,088 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 5,018, ఎస్ఎల్‌బీసీకి 1,800 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 11,906 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయానికి 11,906 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. జలాశయం నీటిమట్టం 804.70 అడుగుల వద్ద ఉంది. ఇది 31.3963 టీఎంసీలకు సమానం.

అంగడి సరుకుగా తనయుడు



ప్రత్తిపాడు: మద్యానికి బానిసైన ఓ తండ్రి డబ్బులు లేక తన ఏడాదిన్నర పసికందును అమ్మేసిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాలు.. వినుకొండకు చెందిన కనరగిరి వసంతరావు, ఏలూరుకు చెందిన కొండమ్మలకు కొన్నేళ్ల కిందట వివాహం అయింది. వీరికి ఇద్దరు కుమారులు. బంధువులు ప్రత్తిపాడు మండలం కోయవారిపాలెంలో ఉండటంతో, వీరు కూడా ఇక్కడకే వచ్చి కొంతకాలంగా నివాసం ఉంటున్నారు. కొండమ్మ కూలి పనులు చేసుకుంటూ, వసంతరావు చేపలు పట్టుకుంటూ జీవనం సాగిస్తున్నారు. నాలుగు రోజుల కిందట చిన్నకుమారుడైన ఏసురాజు(ఏడాదిన్న వయస్సు)ను సాయంత్రం సమయంలో తీసుకుని ఎటో వెళ్లిపోయాడు. నాలుగు రోజుల తరువాత బుధవారం రాత్రి తండ్రి ఒక్కడే ఇంటికొచ్చాడు. దీంతో కుమారుడు ఎక్కడున్నాడని, ఏం చేశావని కొండమ్మ భర్తను నిలదీసింది. దీంతో యనమదలలో పిల్లల్లేని ఒక వ్యక్తికి రూ.40 వేలకు బిడ్డను ఇచ్చేశానని చెప్పాడు. దీంతో ఏమిచేయాలో పాలుపోని భార్య కొండమ్మ ప్రత్తిపాడు పోలీసులను ఆశ్రయించింది. ఎస్‌ఐ రవీంద్రబాబు విచారణ చేపట్టారు.

ఆగస్టు నాటికి వైద్య కళాశాలలో అడ్మిషన్లు

చిలకలపూడి(మచిలీపట్నం): మచిలీపట్నం వైద్యకళాశాలలో ఆగస్టు నాటికి 2023–24 విద్యాసంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభించనున్నట్లు కృష్ణా కలెక్టర్ పి. రాజాబాబు తెలిపారు. బుధవారం ఆయన చాంబర్‌లో వైద్యకళాశాల భవన నిర్మాణాల పురోగతిపై సంబంధిత అధికారులతో చర్చించారు. తరగతి గదులు, లెక్చరర్ గ్యాలరీ, ప్రయోగశాల, అడ్మినిస్ట్రేషన్, అకడమిక్ అండ్ ఎగ్జామినేషన్ బ్లాక్‌లు, వసతిగృహాల నిర్మాణాల పురోగతిని మ్యాప్ ద్వారా కలెక్టర్ పరిశీలించారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా

బాపట్ల: పక్కా గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై డివిజన్, మండల స్థాయి అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీలలోని పక్కాగృహాల నిర్మాణాలు వేగంగా జరగడానికి అధికారులు వార్షిక ప్రణాళికలు రూపొందించుకోవాలని చెప్పారు. జగనన్న కాలనీలలో భూమి చదును చేసే ప్రక్రియ నెలాఖరులో పూర్తి చేయాలని కోరారు. పురోగతిలో లేని 30,557 గృహాలను లబ్ధిదారులు నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని చెప్పారు. మండల స్థాయి అధికారులు ప్రతి వారం పక్కా గృహాల నిర్మాణాలపై కలెక్టరేట్‌కి నివేదిక పంపాల్సి ఉందని వివరించారు. 16 వేల గృహాల నిర్మాణాలు ప్రారంభించకపోవడంపై కలెక్టర్ ఆరా తీశారు. లబ్ధిదారులంతా ఇళ్లను నిర్మించుకోవడానికి అవసరమైన వనరులు సమకూర్చాలని అధికారులకు సూచించారు. 7,400 గృహాలు పునాది స్థాయిలో నిలిచిపోవడం ఏమిటని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మూడు నెలలలో ఆ గృహాలు పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. సచివాలయాలలోని ఇంజినీరింగ్ అసిస్టెంట్ల సేవలను వినియోగించుకోవాలని వివరించారు. 30,557 గృహాల నిర్మాణాలు చేపట్టడానికి లబ్ధిదారులకు రుణ సదుపాయం కల్పించాలన్నారు. ప్రస్తుతం 19,154 మందికి రుణం అందించగా, 62.68 శాతం రుణ పంపిణీ అయిందని పేర్కొన్నారు. మిగిలిన వారికి రుణం అందించేలా డీఆర్‌డీఏ మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. వేమూరు, అమృతలూరు, చుండూరు మండలాలలో గృహ నిర్మాణాల పురోగతి 30 శాతం కూడా మించకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. సొంతభూమిలో పక్కా గృహాల నిర్మాణం పురోగతి లేకపోవడం ఏమిటని పలు మండలాల అధికారులను కలెక్టర్ నిలదీశారు. పక్కాగృహాల నిర్మాణాల స్థితిగతులపై క్షేత్రస్థాయిలో ప్రతిరోజు ఆన్‌లైన్‌లో నివేదిక నిక్షిప్తం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా, పక్కన జేసీ శ్రీధర్

గడప గడపకు మన ప్రభుత్వం పనులు..

గడప గడపకు మన ప్రభుత్వం అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ రంజిత్ బాషా కోరారు. జిల్లాలో 1,033 పనులు మంజూరు కాగా, 74 పనులు ఇంత వరకు ప్రారంభం కాకపోవడంపై ఆరా తీశారు. ప్రజా అవసరాల దృష్ట్యా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. పనుల నాణ్యతపై అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. నాడు–నేడు పాఠశాలల కార్యక్రమాలు ప్రాధాన్య క్రమంలో పూర్తి చేయాలని కోరారు. 543 పాఠశాలలను రెండో దశలో అభివృద్ధి చేస్తుండగా ఇప్పటి వరకు జిల్లాకు రూ.60కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. రూ.42కోట్ల విలువైన పనులు పూర్తి చేయడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన పనులు గడువులోగా పూర్తిచేయాలని కోరారు. అదనపు తరగతి గదుల నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలలో రాజీపడరాదన్నారు.

భూముల సర్వే..

భూముల రీసర్వే ప్రక్రియ శరవేగంగా చేపట్టాలని మండలాల తహసీల్దార్లను జిల్లా సంయుక్త కలెక్టర్ సి.హెచ్. శ్రీధర్ ఆదేశించారు. రెండో దశ రీసర్వే ప్రక్రియలో ఎంపిక చేసిన గ్రామాలలో నిర్దేశించిన గడువులోగా లక్ష్యాలు పూర్తి చేయాలని కోరారు. 32,875 ప్రాంతాలలో సరిహద్దు రాళ్లు వేయాల్సి ఉండగా, 32, 168 సరిహద్దుల్లో పూర్తయిందని పేర్కొన్నారు. నిబంధనల మేరకు ప్రకటన చేయడం, భూమి హక్కుదారుల పత్రాలను పరిశీలించి హద్దులు చూపించే ప్రక్రియ గడువులోగా ముగించాలని చెప్పారు. ప్రజలకు అవసరమైన ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలను వెంటనే జారీ చేయాలని కోరారు. సమావేశంలో డీఆర్‌ఓ కె.లక్ష్మీశివజ్యోతి, ప్రకాశం జెడ్పీ సీఈఓ బి.జాలిరెడ్డి పాల్గొన్నారు.

పంట నష్టం అంచనా పూర్తి

కొరిటెపాడు(గుంటూరు): అకాల వర్షాలతో జిల్లాలో 1,226 మంది రైతులకు చెందిన 686.41 హెక్టార్లలో రబీ పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు అంచనా వేశారు. వీటిలో 595.56 హెక్టార్లలో వ్యవసాయ పంటలు, 90.85 హెక్టార్లలో ఉద్యాన పంటలు ఉన్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం ఎన్యుమరేషన్ నిర్వహించింది. ఎన్యుమరేషన్ పూర్తి కావడంతో ఇన్‌పుట్ సబ్సిడీ కోసం జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. మంగళగిరి మండలంలో మొక్కజొన్న 327.71 హెక్టార్లు, జొన్న 11.43 హెక్టార్ల పంట నష్టం జరిగింది. తాడేపల్లి మండలంలో మొక్కజొన్న 60.62 హెక్టార్లు, జొన్న 1.99 హెక్టార్ల, దుగ్గిరాల మండలంలో మొక్కజొన్న 147.70 హెక్టార్లు, జొన్న 18.26 హెక్టార్ల ప్రకారం మొత్తం 165.97 హెక్టార్లలో, తుళ్లూరు మండలంలో మొక్కజొన్న 4.22 హెక్టార్లలో, ఫిరంగిపురంలో పొగాకు పంట 2.4 హెక్టార్లలో, తాడికొండలో మొక్కజొన్న 21.24 హెక్టార్లలో నష్టం జరిగింది. ఉద్యాన పంటలకు రూ.23,78,105 మొత్తం కలిపి రూ.96,36,070 విడుదల చేయాలని ప్రతిపాదనలు చేశారు.



రంజాన్ మాసం సందర్భంగా జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం బాపట్లలో ఇఫ్తార్ విందు ఇచ్చారు. స్థానిక కాపు కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీలు డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, పోతుల సునీత, ఎమ్మెల్యే కోన రఘుపతి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎస్పీ వకుల్ జిందాల్, జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీశివ జ్యోతి పాల్గొన్నారు. -బాపట్ల

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కఠిన చర్యలు

- పోలీస్ అధికారులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు
- రోడ్డు ప్రమాదాల నివారణకు ఎస్పీ తీసుకున్న చర్యలు అభినందనీయం
- వారానికోకసారి ఎస్‌హెచ్‌ఓ గ్రామాలు, వార్డుల్లో పర్యటించాలి
- సమీక్ష సమావేశంలో ఐజీ జి.పాలరాజు

బాపట్ల టౌన్: బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఐజీ జి.పాలరాజు ఆదేశించారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను 40 శాతం పైగా తగ్గించడం అనేది సామాన్యమైన విషయం కాదని కితాబు ఇచ్చారు. దానికి జిల్లా ఎస్పీ ఆదేశాలతో పటిష్టమైన చర్యలు తీసుకుని అందరూ కలిసికట్టుగా పనిచేయడం వలన ఇది సాధ్యపడిందని పేర్కొన్నారు. ఫిర్యాదుదారులు ఎంతో బాధతో వారి సమస్య పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్‌లకు వస్తుంటారని, వారితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. వారి సమస్యలను



సమావేశంలో మాట్లాడుతున్న ఐజీ జి.పాలరాజు

అడిగి తెలుసుకొని తక్షణమే స్పందించి చట్టపరిధిలో సమస్య పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. పోలీస్ స్టేషన్ పనితీరు స్టేషన్ ఎస్‌హెచ్‌ఓపై ఆధారపడి ఉంటుందని, బాధ్యతాయుతంగా, చట్ట పరిధిలో అంకితభావంతో విధులు నిర్వహిస్తూ నిబద్ధతో వ్యవహరించాలని ఆదేశించారు. వారంలో ఒకరోజు స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ తప్పనిసరిగా గ్రామ పర్యటన చేయాలని చెప్పారు. అప్పుడే ప్రత్యక్షంగా ప్రజలతో మమేకం అవ్వగలుగుతామని అభిప్రాయపడ్డారు. దాని ద్వారా గ్రామాలు, వార్డుల్లోని పరిస్థితులపై అవగాహన ఏర్పడడంతో పాటు గ్రామ సమాచారం తెలుస్తుదన్నారు. ఒంటరి మహిళల సమాచారం తెలుసుకోవాలని, మహిళా పోలీసులు వారి గృహాలను తరచూ సందర్శిస్తూ ఉండాలని సూచించారు. మహిళలు, బాలికలు, చిన్నారుల అదృశ్యం కేసుల్లో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. లైంగిక దాడి కేసులు ఇతర మహిళా సంబంధిత నేరాల్లో దర్యాప్తు వేగవంతం చేయాలని, కీలకమైన కేసుల్లో శాస్త్రీయ పద్ధతుల్లో దర్యాప్తు సమగ్రంగా చేపట్టాలన్నారు. నిర్దిష్ట గడువులోగా కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని కోరారు. హత్య నేరాల విచారణలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. జైలు నుంచి విడుదలైన నిందితుల కదలికపై నిఘా ఉంచాలి. విచారణ దశలో ఉన్న కేసుల యొక్క దర్యాప్తు వేగవంతం చేయాలని ఆదేశించారు.

ఎస్పీ వకుల్‌జిందాల్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను అడ్డుకట్టకు పటిష్ట చర్యలు తీసుకున్నామని చెప్పారు. జిల్లాలోని 17 కళాశాలల్లో సంకల్పం కార్యక్రమం నిర్వహించినట్లు వివరించారు. విద్యార్థులు డ్రగ్స్‌కు దూరం ఉంటామని వారితో ప్రతిజ్ఞ చేయించి, క్విజ్ పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో నేరాలను కట్టడికి 1174 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో బాపట్ల అడిషనల్ ఎస్పీ పి.మహేష్, డీసీఆర్‌బీ డీఎస్పీ జి.లక్ష్మయ్య, డీఎస్పీ ఎ. శ్రీనివాసరావు, చీరాల డీఎస్పీ పి.శ్రీకాంత్, రేపల్లె డీఎస్పీ టి.మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఉపాధి హామీ సిబ్బంది సస్పెన్షన్

చినగంజాం: ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సిబ్బందిని కలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ కె.స్వరూపరాణి బుధవారం తెలిపారు. ఏపీఓ కె.సంతోషం, టెక్నికల్ అసిస్టెంట్‌లు కె.మారుతి, ఏ కృష్ణారెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్‌లు కె.విజయ్ కిరణ్, ఎం. అంకబాబు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు కె.నాగరాజు, వి.కిషోర్, పి.శివకృష్ణ సస్పెండ్ అయిన వారిలో ఉన్నట్లు చెప్పారు. ఉపాధి పనులు సక్రమంగా నిర్వహించ లేదనే కారణంతో చర్యలు తీసుకున్నట్లు వివరించారు.

చదరంగంతో మేధో శక్తి పెంపు

విజయవాడ స్పోర్ట్స్: చిన్నారుల్లో మేధో శక్తిని పెంచేందుకు చదరంగం క్రీడ దోహదపడుతుందని పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. రాష్ట్ర స్థాయి అండర్–17 బాలికల చెస్ రేటింగ్ టోర్నమెంట్ బ్రోచర్‌ను విజయవాడ ఎంజీ రోడ్డులోని ఆయన కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఉమ్మడి కృష్ణాజిల్లాకు చెందిన ఎంతో మంది క్రీడాకారులు అంతర్జాతీయ చదరంగం క్రీడా పోటీల్లో రాణించినట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేశారు.

బాధితులకు సత్వరమే న్యాయసేవలు

- హైకోర్టు జడ్జి సోమయాజులు
- 6వ అడిషనల్ జిల్లా సెషన్స్ కోర్టు ప్రారంభం

బాపట్ల టౌన్: న్యాయం కోసం కోర్టును ఆశ్రయించే బాధితులకు సత్వరమే న్యాయసేవలు అందించాలని రాష్ట్ర హైకోర్టు జడ్జి, గుంటూరు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి డీవీఎస్ఎస్ సోమయాజులు ఆదేశించారు. పట్టణంలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన 6వ అడిషనల్ జిల్లా సెషన్స్ కోర్టును బుధవారం సాయంత్రం ప్రారంభించారు. హైకోర్టు జడ్జి సోమయాజులు మాట్లాడుతూ పెండింగ్ కేసుల్లో పురోగతి సాధించేందుకు ఈ కోర్టు ఉపయోగపడుతుందని చెప్పారు. నూతనంగా ఏర్పాటు చేసిన కోర్టును అన్నివిధాల అభివృద్ధి చేసేందుకు హైకోర్టు సహకారం ఉంటుందని పేర్కొన్నారు. తొలుత పట్టణంలోని అర్‌అండ్‌బీ అతిథి గృహంలో హైకోర్టు జడ్జిలను జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్‌జిందాల్ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. అనంతరం హైకోర్టు జడ్జిలను బాపట్ల బార్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో హైకోర్టు జడ్జిలు బి.కృష్ణమోహన్, వడ్డిబోయిన సుజాత, వెంకటజ్యోతిర్మయి ప్రతాపలతో పాటు గుంటూరు, బాపట్ల కోర్టుల జడ్జిలు, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



6వ అడిషనల్ జిల్లా సెషన్స్ కోర్టును ప్రారంభిస్తున్న హైకోర్టు జడ్జి సోమయాజులు

సీనియర్ సివిల్ న్యాయమూర్తుల బదిలీలు

గుంటూరు లీగల్: రాష్ట్ర వ్యాప్తంగా 40 మంది సీనియర్ సివిల్ జడ్జిలను బదిలీ చేస్తూ ఏపీ హైకోర్టు రిజిస్ట్రార్(విజిలెన్స్) సునీత బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అందులో గుంటూరు జిల్లాకు చెందిన ఏడుగురు జడ్జిలు ఉన్నారు. వారి స్థానంలో కొత్త న్యాయమూర్తులు నియమితులయ్యారు. గుంటూరు ఒకటో అదనపు సీనియర్ సివిల్ జడ్జి డి.విజయసారథి రాజు, తిరుపతి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగా బదిలీ కాగా, ఆయన స్థానంలో కాకినాడ ఒకటో అదనపు సీనియర్ సివిల్ జడ్జి వై.గోపాల కృష్ణ రానున్నారు. గుంటూరు డీఎల్ఎస్ఏ సెక్రటరీ కె.రత్నకుమార్, విశాఖపట్నం ఆరో అదనపు సీనియర్ సివిల్ జడ్జిగా బదిలీ కాగా, ఆయన స్థానంలో విశాఖపట్నం ఆరో అదనపు సీనియర్ సివిల్ జడ్జి జి.చంద్రమోహేశ్వరి, గుంటూరు నాలుగో అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎ.సునీత రాణి, తిరుపతి అదనపు సీనియర్ సివిల్ జడ్జిగా బదిలీ కాగా, ఆమె స్థానంలో పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి ఎం.కుముదిని, తెనాలి అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి, నెల్లూరు డీఎల్ఎస్ఏ సెక్రటరీగా బదిలీ కాగా, ఆమె స్థానంలో తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట సీనియర్ సివిల్ జడ్జి ఎం.శ్రీధర్, తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి టి.రామచంద్రుడు, విజయవాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగా బదిలీ కాగా, ఆయన స్థానంలో పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి వై.బెన్నయ్య నాయుడు, మంగళగిరి సీనియర్ సివిల్ జడ్జి డి.శేషయ్య, విజయవాడ నాలుగో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్‌గా బదిలీ కాగా, ఆయన స్థానంలో విజయవాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వై.నీరజ, గుంటూరు రెండో అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎం.వి.శేషమ్మ, విశాఖపట్నం డీఎల్ఎస్ఏ సెక్రటరీగా బదిలీ కాగా, ఆమె స్థానంలో నర్సీపట్నం సీనియర్ సివిల్ జడ్జి టి.లీలావతి నియమితులయ్యారు.

జూన్ 12 నాటికి నాడు- నేడు పనులు పూర్తి

జిల్లా కలెక్టర్ శివశంకర్ ఆదేశం

నరసరావుపేట: పాఠశాలల అభివృద్ధికి జిల్లాలో నాడు– నేడు కింద చేపట్టిన పనులు జూన్ 12వ తేదీ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి మండల అధికారులతో నాడు– నేడు పనులపై వీడియో కాన్ఫరెన్స్ బుధవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో నైట్ వాచ్‌మెన్‌లను ఏప్రిల్ 30వ తేదీ నాటికి నియమించాలని చెప్పారు. మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న ఆయాల భర్తలకు తొలి ప్రాధాన్యమివ్వాలని సూచించారు. అనాథ పిల్లలకు సంబంధించి కొన్ని సాంకేతిక సమస్యలైన ఆధార్ అప్‌డేషన్, గార్డియన్ లేకపోవడం, సరైన బ్యాంక్ అకౌంట్ గుర్తించకపోవడం వంటివి వెరిఫై చేసి మండల విద్యాశాఖ అధికారులు బాధ్యత ఉన్న అకౌంట్లను అందజేసినట్లయితే అమ్మఒడి నిధులను ఆయా అకౌంట్లలో జమ చేయడం జరుగుతుందని చెప్పారు. మిషన్ వాత్సల్య పథకానికి ఈనెల 26వ తేదీ లోగా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. జిల్లాకు సంబంధించి రివాల్వింగ్ ఫండ్ సుమారు రూ.30 కోట్ల వరకు విడుదల అయినట్లు వివరించారు. సదరు సిమెంటు కొరత లేకుండా ఎప్పటికప్పుడు సంబంధిత పరిశ్రమలు అధికారులతో చర్చించి సకాలంలో సిమెంటు అందేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ అధికారిని ఆదేశించారు. బడి పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై పగడ్బందీగా అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.శామ్యూల్, డీఆర్‌డీఏ పీడీ బాలూనాయక్, సమగ్ర శిక్ష అధికారి విజయకుమార్, పరిశ్రమల శాఖ అధికారి వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.



పనులపై సమీక్ష చేస్తున్న జిల్లా కలెక్టర్ శివశంకర్

150 కిలోల గంజాయి స్వాధీనం

మార్టూరు: బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద అధికారుల కళ్లుగప్పి గత ఆదివారం మిస్సయిన కారు బుధవారం అద్దంకి సమీపంలోని బొమ్మనంపాడు వద్ద పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కారులో ఉన్న సుమారు 150 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గత ఆదివారం మార్టూరు సీఐ ఎస్కే టి.ఫిరోజ్, బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ కారు ఆపకుండా వెళ్లిపోయింది. మరుసటి రోజు ఎస్పీ వకుల్ జిందాల్.. టోల్ ప్లాజా వద్ద వాహనం గురించి ఆరా తీయటం తెలిసిందే. ఈ క్రమంలో గంజాయిని అక్రమంగా తరలిస్తున్న వాహనం బుధవారం అద్దంకి పోలీసులకు దొరికింది. ఈ విషయమై సీఐ ఫిరోజ్ మాట్లాడుతూ ఆదివారం మిస్ అయిన వాహనం, అద్దంకి అధికారులు స్వాధీనం చేసుకున్న కారు ఒకటేనని తెలిపారు. ఆదివారం నుంచి జాతీయ రహదారిపై ఉన్న అన్ని టోల్‌ప్లాజాల వద్ద పరిశీలించగా వివరాలు లభ్యం కాలేదని.. మార్టూరు పరిసర ప్రాంతాల్లోనే ఆ వాహనం ఉండవచ్చు అని భావించామన్నారు. చివరకు అదే నిజమైందని తెలిపారు. పోలీసు తనిఖీలకు భయపడి గంజాయి అక్రమ రవాణా నిందితులు వాహనాన్ని బొమ్మనంపాడు వద్ద వదిలేసి పారిపోయారని సీఐ చెప్పారు.



బొమ్మనంపాడు వద్ద అధికారులు స్వాధీనం చేసుకున్న గంజాయి రవాణా వాహనం

పది మూల్యాంకనం ప్రారంభం

నరసరావుపేట ఈస్ట్: పదో తరగతి పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం బుధవారం ప్రారంభమైంది. ప్రకాష్‌నగర్‌లో సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన మూల్యాంకన కేంద్రంలో దాదాపు 2లక్షల జవాబు పత్రాలను ఉపాధ్యాయులు మూల్యాంకన చేయనున్నారు. బుధవారం నుంచి 26వ తేదీ వరకు ఎనిమిది రోజులపాటు మూల్యాంకనం నిర్వహించనున్నారు. జిల్లా నలుమూలల నుంచి 1079 మంది ఉపాధ్యాయులు తొలిరోజు మూల్యాంకనంలో పాల్గొన్నారు. సబ్జెక్ట్‌ల వారీగా బోర్డులను ఏర్పాటు చేశారు. తెలుగు బోర్డులు 26, హిందీ 26, ఇంగ్లిష్ 24, గణితం 27, ఫిజికల్ సైన్స్ 25, నాచురల్ సైన్స్ 24, సాంఘిక శాస్త్రం 27, ఒకేషనల్ పేపర్లకు 4 బోర్డులను ఏర్పాటు చేశారు. మూల్యాకనంలో చీఫ్ ఎగ్జామినర్లు 183మంది, ఎగ్జామినర్లు 549 మంది, స్పెషల్ అసిస్టెంట్స్ 164మంది విధులలో పాల్గొన్నారు. మూల్యాంకన కేంద్రంలో ఏర్పాట్లను డీఈఓ కె.శామ్యూల్, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్ కేఎంఏ హుసేన్, డెప్యూటీ డీఈఓలు వేణుగోపాలరావు, వెంకటేశ్వరరావు పర్యవేక్షిస్తున్నారు.



పదో తరగతి మూల్యాంకనాన్ని పరిశీలిస్తున్న డీఈఓ శామ్యూల్

పగడ్బందీ ఏర్పాట్లు చేశాం

పది మూల్యాంకన కేంద్రంలో ఉపాధ్యాయులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశాము. తాగునీరు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, క్యాంటీన్ వంటి సదుపాయాలు కల్పించాం. ప్రతి గదిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. పల్నాడు జిల్లాలో తొలిసారిగా మూల్యాంకనం జరుగుతున్న దృష్ట్యా ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా మూల్యాంకనం నిర్వహించి కచ్చితమైన ఫలితాలను అందజేస్తాం.

–కె.శామ్యూల్, డీఈఓ

గృహనిర్మాణాలు వేగవంతానికి కృషి



పేరేచర్ల జగనన్న కాలనీ లే-అవుట్‌ను పరిశీలించిన మంత్రి జోగి రమేష్. చిత్రంలో రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, చంద్రగిరి ఏసురత్నం తదితరులు

- రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్
- పేరేచర్ల జగనన్న కాలనీ పరిశీలన

మేడికొండూరు: జగనన్న కాలనీల్లో గృహనిర్మాణాల వేగవంతానికి కృషి చేస్తున్నట్టు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ చెప్పారు. పేరేచర్ల వైఎస్సార్ జగనన్న కాలనీ లే-అవుట్‌లో ఇంటి నిర్మాణాల పురోగతిని బుధవారం ఆయన రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, లేళ్ల అప్పిరెడ్డి, చంద్రగిరి ఏసురత్నం, ఎమ్మెల్యే మద్దాళిగిరిధర్‌రావు, గృహనిర్మాణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్‌జైన్, ఎండీ శివప్రసాద్, కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, అసిస్టెంట్ కలెక్టర్ శివన్నారాయణ శర్మతో కలిసి పరిశీలించారు. లే-అవుట్‌లో గృహనిర్మాణాల పురోగతిపై కలెక్టర్ మంత్రికి వివరించారు. అనంతరం జోగి రమేష్ మాట్లాడుతూ 414.89 ఎకరాల్లో వేసిన ఈ లేఅవుట్ రాష్ట్రంలోనే రెండో అతిపెద్దదని చెప్పారు. ఇందులో 18.261 ప్లాట్లు వేసినట్లు వివరించారు. 11,938 ఇళ్లను మంజూరు చేశామని, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు 9,219, ప్రత్తిపాడు పరిధిలోని ప్రజలకు 1,166, గుంటూరు రూరల్ మండల పరిధిలోని ప్రజలకు 1,253 ఇళ్లను కేటాయించినట్టు వెల్లడించారు. ఇప్పటివరకు 37 గృహాలు పూర్తయ్యాయని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కాలనీ ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ. 21.488 కోట్లని వెల్లడించారు. ఇక్కడ తాత్కాలిక నీటి సరఫరా కోసం రూ. 541 లక్షలు మంజూరు చేశామని జోగి రమేష్ చెప్పారు. ఇప్పటి వరకు గృహనిర్మాణం కోసం రూ.39.86 కోట్లు, మెటీరియల్ కోసం రూ.16.15 కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. గృహ నిర్మాణ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సాయినాథ్ కుమార్, ఈఈ శంకరరావు, మేడికొండూరు తహసీల్దారు జి.కరుణకుమార్ పాల్గొన్నారు.

హ్యాపీ జర్నీ

- సమస్య ఉందా.. ఫిర్యాదు చేయండి..
- 'రైల్ మదద్' యాప్‌ను ప్రవేశపెట్టిన రైల్వే శాఖ
- 35 రకాల ఫిర్యాదులు చేసే అవకాశం
- సిబ్బందిలో జవాబుదారీతనం పెంచేందుకు కృషి



రైల్ మదద్ యాప్

లక్ష్మీపురం(గుంటూరు): ప్రయాణికుల సుఖవంత ప్రయాణం, సౌలభ్యంతోపాటు సిబ్బందిలో జవాబుదారీతనం పెంచేందుకు రైల్వే శాఖ వినూత్న కార్యక్రమాలు చేపడుతోంది. ఇప్పటికే ప్రయాణికుల భద్రత కోసం టోల్‌ఫ్రీ నంబర్లను ప్రకటించిన ఆ శాఖ ఇప్పుడు ప్రయాణ సమయంలో ఏ సమస్య తలెత్తినా వెంటనే ఫిర్యాదు చేసేందుకు రైల్ మదద్ యాప్‌ను రూపొందించింది. ఈ యాప్‌లో ప్రయాణికులు 35 రకాల సేవలపై ఫిర్యాదు చేసే అవకాశం కల్పించింది. ప్రయాణికులు సమస్య ఫొటోను అప్‌లోడ్‌చేసి ఫిర్యాదు చేయొచ్చు. అయితే ఫిర్యాదుదారు విధిగా టికెట్ కలిగి ఉండాలి. ఒకవేళ ప్లాట్‌ఫాంపై ఉంటే ప్లాట్ ఫాం టికెట్ కలిగి ఉండాలి. ఫిర్యాదులో టికెట్ వివరాలు టైప్ చేయాల్సి ఉంటుంది.

యాప్ ఇలా డౌన్‌లోడ్ చేసుకోండి

ఆండ్రాయిడ్ ఫోన్‌లో ప్లే స్టోర్‌లోకి వెళ్లి మదద్ అని టైప్ చేసి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అందులో అడిగిన ప్రశ్నలకు అంగీకారం తెలిపిన అనంతరం యాప్ డౌన్‌లోడ్ అవుతుంది. ముందు ప్రయాణికుడి పేరు, ఫోన్ నంబర్ టైప్ చేస్తే సెల్‌కు ఓటీపీ వస్తుంది. అది ఎంటర్ చేస్తే యాప్‌లో ఫిర్యాదు చేసే పేజీ ఓపెన్ అవుతుంది. అక్కడ సూచించిన వివరాల మేరకు ఫిర్యాదు అప్‌లోడ్ చేస్తే వెంటనే సెల్‌ఫోన్‌కు సమాధానం వస్తుంది.

నిరంతరం ఉన్నతాధికారుల పర్యవేక్షణ

మదద్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులపై జనరల్ మేనేజర్ (జీఎం) డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) పర్యవేక్షించి ఫిర్యాదు స్థాయిని బట్టి సంబంధిత విభాగానికి చెందిన ముఖ్య అధికారికి చేరవేస్తారు. దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా ఆదేశాలిస్తారు. ఫిర్యాదుపై అధికారుల స్పందనను బట్టి పరిష్కారానికి పట్టే సమయం, ఇతర వివరాలపై ప్రయాణికుల ఫోన్‌కు మెసేజ్ పంపిస్తారు.

ఫిర్యాదు చేసే ఫిర్యాదులు ఇవే..

- రిజర్వేషన్ చేయించినా వెయిటింగ్ జాబితాలో ఉండడం.
- టీటీఈ, ఇతర సిబ్బంది అవినీతి
- నాణ్యతలేని ఆహారం
- మరుగుదొడ్ల అపరిశుభ్రత
- బోగీల అపరిశుభ్రత
- రైల్వే సిబ్బంది నిర్లక్ష్యం, దురుసు ప్రవర్తన
- అనుమానాస్పద వ్యక్తుల సంచారం
- వస్తువులను మరిచిపోవడం
- రైళ్ల రాకపోకల్లో ఆలస్యం
- జూదం, ధూమపానం చేసే ప్రయాణికుల వల్ల కలిగే అసౌకర్యం
- రైల్వే స్టేషన్‌లో నీటి కొరత, వేచి ఉండే గదుల కొరత
- మహిళల పట్ల అసభ్య ప్రవర్తన, ఈవ్‌టీజింగ్
- తినుబండారాల అధిక ధరలు
- ప్యాంట్రీ కార్ అపరిశుభ్రత

ఆర్‌బీకేల ద్వారా నాణ్యమైన మిరప విత్తనాలు



నరసరావుపేట రూరల్: రైతుభరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన మిరప విత్తనాలను సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు ఉద్యాన శాఖ అధికారి దాసరి నవీన్‌కుమార్ తెలిపారు. కొండకావూరులో ఏర్పాటు చేసిన షేడ్‌నెట్ నర్సరీలను బుధవారం ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ కొత్తగా నర్సరీలు ఏర్పాటు చేసుకునే వారు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. గతంలో లైసెన్స్ తీసుకున్న వారు రెన్యూవల్ చేసుకోవాలన్నారు. లైసెన్స్ లేకుండా మిరప నారును విక్రయించే నర్సరీలపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తనాలు కావాల్సిన వారు గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. దుకాణాల్లో విత్తనాలు కొనుగోలు చేస్తే లాటు నంబరుతో బిల్లు తీసుకోవాలని చెప్పారు. హైబ్రిడ్ రకాలే కాకుండా లాంఫాం విడుదల చేసిన రకాలు, ఐఐహెచ్‌ఆర్ విడుదల చేసిన రకాలు మంచి దిగుబడులు ఇస్తున్నాయని వివరించారు.

పాలిసెట్‌కు ఉచిత శిక్షణ

రేపల్లె: పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్ రాసే అభ్యర్థులకు ఉచిత శిక్షణనిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.చంద్రశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే10న జరగనున్న ప్రవేశ పరీక్షకు సిద్ధమయ్యే అభ్యర్థులు శిక్షణ తరగతులను వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రత్యేక తరగతులు జరుగుతాయని, అభ్యర్థులు ఈనెల 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు స్థానిక కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

బొగ్గు లారీ దగ్ధం

రొంపిచర్ల: అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారిపై మర్రిచెట్టుపాలెం సమీపంలో బుధవారం జరిగిన అగ్నిప్రమాదంలో లారీ దగ్ధమై సుమారు రూ.60 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లింది. నెల్లూరు నుంచి బొగ్గు లోడుతో తెలంగాణ రాష్ట్రంలోని చిట్యాలకు వెళ్తున్న లారీ మర్రిచెట్టుపాలెం సమీపంలోకి రాగానే షార్ట్‌సర్క్యూట్ వల్ల మంటలు ఎగసినట్టు డ్రైవర్ తెలిపాడు. మంటలు చెలరేగగానే డ్రైవర్ లారీ ఆపేసి కిందకి దిగి ప్రాణాలు కాపాడుకున్నాడు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంవల్ల 3 గంటల పాటు రాకపోకలకు అంతరాయం కలిగింది.

ఇఫ్తార్.. కను'విందు'

రంజాన్ మాసం సందర్భంగా జిల్లా మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం గుంటూరు పట్టాభిపురంలోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూ ఘర్ కం షాదీఖానాలో ఇఫ్తార్ విందు అట్టహాసంగా జరిగింది. కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి, ఎస్పీ ఆరీఫ్ హఫీజ్, రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హనీ క్రిస్టినా, ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి, చంద్రగిరి ఏసురత్నం, కే.ఎస్. లక్ష్మణరావు, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, జేసీ రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, డీఆర్వో కె.చంద్రశేఖర్ రావు, గుంటూరు మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయకుడు, డెప్యూటీ మేయర్ షజిల తదితరులు పాల్గొన్నారు. తొలుత వీరు ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఇఫ్తార్ విందు ఆరగించారు. కలెక్టర్ మాట్లాడుతూ ముస్లింలకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

– లక్ష్మీపురం(గుంటూరు)



పెదకాకానిలో నేడు బాజీబాబా ఉరుసు

- సర్వం సిద్ధం చేసిన అధికారులు
- నిర్వహణకు వక్ఫ్‌బోర్డు కమిటీ ఏర్పాటు



పెదకాకానిలో అలంకరించిన బాజీబాబా దర్గా

పెదకాకాని: సయ్యద్ బాజీ షహీద్ అవులియా దర్గా 535వ ఉరుసు మహోత్సవం నిర్వహిస్తున్నట్లు జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్, దర్గా ఈఓ షేక్ ముక్తార్ బాషా వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఆధ్వర్యంలో గురు, శుక్రవారాలలో రెండు రోజుల పాటు బాజీబాబా దర్గా ఉరుసు మహోత్సవం సంప్రదాయ పద్ధతిలో వైభవంగా జరుగుతుందన్నారు. వక్ఫ్‌బోర్డు అధికారులు, భక్తులు అందరి సహకారంతో భారీగా నిర్వహిస్తున్నామన్నారు. ఉరుసు మహోత్సవం పురస్కరించుకుని బాజీబాబా దర్గాలో ప్రత్యేక అలంకరణలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే వేలాదిగా తరలివచ్చే భక్తుల కోసం వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని తాగునీరు, టెంట్లు ఏర్పాటు చేశామన్నారు. పోలీసు, వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీ అధికారులు సహాయ సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈనెల 20వ తేదీ వేకువ జామున ప్రార్థనలతో 535వ ఉరుసు మ హోత్సవం ప్రారంభమవుతుందన్నారు. సాయంత్రం 5 గంటలకు చాందినీ అలంకరణ, రాత్రి 10 గంటలకు ముస్లింపాలెం జెండా చెట్టు వద్ద నుంచి బాబావారి గంధం, గుర్రంపై గొప్ప ఊరేగింపుగా బయలు దేరుతుందన్నారు. ఉరుసు నిర్వహణకు వక్ఫ్ బోర్డు నుంచి 11 లక్షల రూపాయలు నిధులు ఖర్చు చేసేందుకు అనుమతులు మంజూరు అయ్యాయన్నారు. ఊరేగింపు ముగించుకుని బాబావారి గుర్రం శుక్రవారం సాయంత్రం 4 గంటలకు దర్గాకు చేరుకుంటుందన్నారు. అనంతరం భక్తులకు గంధం పంచిపెట్టడం, దీపారాధన, ఖురాన్ పఠనం, సలామి ప్రార్థనలతో ఉరుసు మహోత్సవం ముగుస్తుందన్నారు. ఉరుసు నిర్వహణకు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉరుసు మహోత్సవం సందర్భంగా బాజీబాబా దర్గా ప్రాంగణం అంతటా విద్యుత్ కాంతులతో కళకళలాడుతోంది. ఈ కార్యక్రమంలో దర్గా ఈఓ షేక్ ముక్తార్‌భాషా, దర్గా సిబ్బంది సత్తార్, రఫీ పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

AUTOMOBILES

VEHICLE FOR SALE

■ కండిషన్‌లోని కాలేజీబస్సులు మహీంద్ర మోడల్ 2011-40 సీట్లు, 2012- 30 సీట్లు, 2013 - 40 సీట్లు, అశోక్ లైలాండ్ 3 బస్సులు మోడల్ 2014 - 50 సీట్లు అమ్మబడును. సెల్: 93966 96668.

EDUCATION

■ 10th, ఇంటర్(ఒకేసం॥లో), డిగ్రీ(1-3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ. సంప్ర॥ శ్రీవెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్, 2/11 బ్రాడీపేట, Gnt 8008145899

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) 91699 22299

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. 76506 91999

TOURS & TRAVELS

■ చార్‌ధామ్ యాత్ర 12-06-23, 3tier ఏసి రైలు, 16రో॥ టికెట్ ఒక్కింటికి 32వేలు, అమరనాథ్ యాత్ర 28-06-23, 16రో॥ టికెట్ ఒక్కింటికి 30వేలు, ST ట్రావెల్స్. 9885853240

WANTED

■ గుంటూరుసిటీలోని ఓల్డ్‌క్లబ్‌రోడ్ నందు గల యాపిల్ డెంటల్ కేర్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ (జీ:10000) & చైర్‌సైడ్ అసిస్టెంట్(జీ:8000) కావలెను 9391562589

■ GNT బ్రాడీపేట + కాకానిరోడ్‌లో వర్క్ చేయుటకు లేడీ టెలికాలర్స్ 50 కావలెను ఇన్సూరెన్స్. నో టార్గెట్స్. T:9AM-6PM, P/T, F/T మంచిజీతం, స్పాట్‌జాయినింగ్ 8885992028, 9985754652

■ Chawra Trading Corp, C& F Mak బ్రాండ్ సెంట్స్ తెనాలి క్రాస్ (మంగళగిరి) నందు 9AM-6PM వరకు వర్క్ చేయుటకు కంప్యూటర్ బిల్లింగ్ అనుభవం గల ఆపరేటర్ కావలెను 9849517632

■ గుంటూరు, బ్రాడీపేటలోని Mandi Arabic Restaurant నందు పనిచేయుటకు యువకులు కావలెను. వసతి సౌకర్యం కలదు 9856595959, 9949977987

■ Wanted System and machine Operators for embossing HSRP Plates. Qul:10+2, ITI or Diploma. Contact 8712126899

■ Wanted Pickers, packers, loaders Unloaders to work in Reliance jio mart, Guntur. Only male candidates. Qul: Inter/10th. Sal:10K-12K 9704666113

■ 24/7 ఎమర్జెన్సీ రవి కార్డియాక్ & డయాబెటిక్ సెంటర్స్ పొన్నూరు కార్డియాలజీ ఓ.పి. సోమ, బుధ, శుక్ర మ.3.30గం॥నుండి సాధారణ ఓ.పి. ప్రతిరోజు ఉ.8గం॥నుండి 24/7 7207370180

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509588

■ Natural బ్యూటీపార్లర్ నందు వర్క్ చేయుటకు వర్కర్స్ కావలెను. 2 సం॥ అనుభవం ఉండాలి. జీతం: 10,000/- నుండి (అనుభవాన్నిబట్టి) పాత గుంటూరు. సంప్ర॥ 6303837283

■ బిజినెస్ మేనేజర్స్/ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. డిగ్రీ, తెలుగు, ఇంగ్లీష్ బాషలపై నైపుణ్యం, 5 సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం గలవారు రెజ్యూములను hoadvtjobs@gmail.comకు పంపగలరు.

■ P.M & Accountant. Qul: PG/DG with good communication skills & accounting knowledge with Tally background. Good salary 9000486768, 9398276995

■ Wanted Qualified and Experienced Marketing Executives to work in a Reputed Organization at Guntur. Attractive Salary and other benefits. Contact: 9848134894

■ బ్యాడ్జి లైసెన్స్ కలిగిన అప్పీ ఆటో డ్రైవర్ కావలెను. గుంటూరు సిటీ లోకల్ వారు మాత్రమే సంప్రదించగలరు. సెల్: 8142842888, 8712346578

■ సొల్యూషన్స్ & ఇన్సూరెన్స్ మొబైల్ వ్యాన్ నందు పనిచేయుటకు ఆపరేటర్స్ కావలెను. గుంటూరు సిటీ వారికి ప్రాధాన్యత. 9059990901

■ గుంటూరు Bus Stand దగ్గర ఆఫీస్ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Qulification : 10th-Degree, Salary : 8000-9000, Time:9AM-6PM 9989398775

■ గుంటూరులోని ప్రముఖ బాలా మార్కెటింగ్ కంపెనీలో పనిచేయుటకు అనుభవం గల రికవరీ ఆఫీసర్ కావలెను. సం॥ staffbala5@gmail.com, ఫోన్: 9849559586

■ ప్రముఖ ఆయిల్ కంపెనీ నందు పని చేయుటకు అకౌంటెంట్(లేడీస్ & జెంట్స్) ఫుల్ టైం వర్క్ చేయుటకు డేటా ఎంట్రీ ఆపరేటర్స్ మరియు ముఠావాళ్ళు కావలెను. గుంటూరు సిటీ లోకల్ వారు మాత్రమే. 8142842888, 8712346578

■ నరసరావుపేటలోని స్టేషన్‌రోడ్‌లో మద్రాస్ ప్రీమియం కాఫీలో పనిచేయుటకు ఆసక్తి కలిగిన యువతి/యువకులు కావలెను. 8గం॥ డ్యూటీ, శాలరీ: 10వేలు. సం॥ 88859 95995

■ సెయింట్ జోసెఫ్(సి.బి.ఎస్.ఈ) స్కూల్, పెదకాకాని 1st to 10th అన్ని సబ్జెక్టులు బోధించుటకు అర్హత, అనుభవం కలిగిన టీచర్లు కావలెను. 8885000039

■ గుంటూరు, పరిసర ప్రాంతాలలోని ప్రముఖ పారిశ్రామిక సంస్థలు మరియు మిల్క్ డైరీలలో మా సంస్థ తరుపున పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. సూపర్‌వైజర్ అర్హతలు:వయస్సు 30-45సం॥ ఇంటర్/డిగ్రీ, ఎత్తు: 05'-06" పైన రిటైర్డ్ ఆర్మీ, పారా మిలిటరీ వారికి ప్రాధాన్యత. గార్డ్ అర్హతలు: వయస్సు: 23-45 సం. 10th ఎత్తు: 05'-05" పైన. లేబర్ యాక్ట్ ప్రకారం జీతం.ఉదయం 11గం.నుండి మీ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సంప్ర:సత్యా ఇన్వెస్టిగేషన్ & సెక్యూరిటీ సర్వీసెస్, బృందావన్‌గార్డెన్స్,ప్యారడైజ్ రెస్టారెంట్ ప్రక్కన గుంటూరు. 7095125556, 0863-2351838

■ Future Focus Mahila Junior College Wants Maths JL, Physics JL, Chemistry JL, Hostel Warden-2 (Ladies Only) Marketing Executives-3 (Only Ladies) Lady Tele Callers-2. 9866211599, 7702846640

■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటి వద్దనే ఉండి ఫిటింగ్ ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20,000 వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర॥ 9063132743

■ గుంటూరు పట్టణ వివాహిత మహిళలకు ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీ లేడీస్ బ్రాంచ్ నందు ఉద్యోగఅవకాశం.Qul:any degree, Age: 27-35 శాలరీ:12-15వేలు 9848366867, 8328247596

■ ఉచిత రెండు నెలల హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల ఫ్రీ యూనిఫామ్ బుక్స్ కంప్యూటర్ కోర్సులు ఫ్రీ వసతి భోజనం ప్రముఖ స్టార్ హోటల్స్‌లో ఉద్యోగాలు ఒక సం॥ తరువాత విదేశాలలో ప్లేస్‌మెంట్ అ:10, వ: 18-30సం॥ 9908739858, 8919170674

■ స్కూల్‌లో జాబ్ అవకాశం: అర్హత 10th/ఆపైన కనీస వేతనం 12000/- టూవీలర్ నడుపగలిగి ఉండవలెను. పురుషులు/స్త్రీలు సంప్ర॥ 92907 52598, 90002 44668

■ Food Court, Outlets for Rent for Food Items Like Juice, Chats, Ice Cream, Pizza, Sweets, Shawarma, Lassi Etc. Guntur Idly Hotel, Brundavan Gardens, 7th Lane, Main Road Guntur. 8464010865

■ మాచర్ల, మండాడి పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం. 12000/- సంప్ర॥ 75696 73994.

■ ఉద్యోగాలు: కంపెనీలో జాబ్ చేయుటకు 10th-డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న స్త్రీ/పురుషులకు శిక్షణలో 9000/- to 12000/- తర్వాత 30,000/- పేజీలు రేపు. ఉచిత వసతి. వ: 28సం.లోపు. సంప్ర: VJA సెల్: 9342294932.

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్సును చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 18K-18K, విజయవాడ ఫోన్: 9840528889, 9840648889

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ పేపర్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
97030 13015
97034 67843
92904 02000

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ బీవీ రావు మృతి



బీవీ రావు (ఫైల్)

పాత గుంటూరు: గుంటూరుకు చెందిన ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ బత్తుల వెంకట అప్పారావు(72)(బీవీ రావు) బుధవారం ఉదయం గుండె పోటుతో కన్నుమూశారు. మూడు దశాబ్దాలుగా అనేకమందికి ఆడిటర్‌గా ఉత్తమ సేవలందించారు. రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు అధ్యక్షులు, అసిస్టెంట్ గవర్నర్‌గా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు డైరెక్టర్‌గా, ఆర్‌వీఆర్ ఇంజనీరింగ్ కళాశాల సంయుక్త కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బీవీ రావు మృతిపట్ల ప్రముఖులు, ఆడిటర్లు, భాగస్వాములు, గడ్డిపాటి సుధాకర్, వి.నరేష్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆదివారం స్తంభాలగరువులోని మహాప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

గురజాలకు యరపతినేని ఏం చేశారు

- ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సూటి ప్రశ్న
- సంక్షేమ ప్రభుత్వంలో మహిళల సంతోషం
- గురజాలకు కట్టుబట్టలతో వచ్చి యరపతినేని భరతం పట్టామని వ్యాఖ్య

పిడుగురాళ్ల రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో గురజాల నియోజకవర్గానికి ఒక్కడినే కట్టుబట్టలతో వచ్చానని, మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావు అరాచకాలను ఎండగట్టి బట్టలూడదీసి పంపించానని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చెప్పారు. పిడుగురాళ్ల మండలం కరపాలపాడులో విలేకరులతో మహేష్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ ప్రభుత్వంలో ఆడపడుచులు సంతోషంగా ఉన్నారన్నారు. తమ ప్రభుత్వంలో మెడికల్ కాలేజీ నిర్మాణమవుతోందని, గత ప్రభుత్వ హయాంలో ఒక్క మరుగుదొడ్డి కూడా నిర్మించలేదని ఎద్దేవా చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై విమర్శలు చేసే అర్హత టీడీపీ నేతలు చంద్రబాబు, లోకేష్, యరపతినేనికి లేదని స్పష్టం చేశారు. గతంలో గురజాలకు వారేమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. నాడు కాసు బ్రహ్మానందరెడ్డి నాగార్జున సాగర్ నిర్మిస్తే, వైఎస్ రాజశేఖరరెడ్డి అద్దంకి-నార్కెట్‌పల్లి బైపాస్ నిర్మించారని, నేడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మెడికల్ కాలేజీ నిర్మాణంతోపాటు ఇంటింటికీ మంచినీరు అందిస్తున్నారని చెప్పారు. తమ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసిరితే యరపతినేని గుంటూరు పారిపోయారని విమర్శించారు. తన మీదే గెలవలేని యరపతినేని పులివెందులలో పోటీ చేస్తాననడం హాస్యాస్పదంగా ఉందని కాసు ఎద్దేవా చేశారు.

కృష్ణానదిలో మహిళ మృతదేహం

రేపల్లె రూరల్: ఇటీవల అదృశ్యమైన రేపల్లె పట్టణానికి చెందిన మహిళ బుధవారం పెనుమూడి పల్లెపాలెం గ్రామంలోని కృష్ణానదిలో మృతదేహమై కనిపించింది. ఎస్‌ఐ సురేష్ కథనం ప్రకారం.. కృష్ణానదిలో మహిళ మృతదేహం తేలిందని గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని రేపల్లె 10వవార్డుకు చెందిన లక్ష్మీ సునీత(47)దిగా గుర్తించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ లక్ష్మీసునీత ప్రతి సోమవారం మోర్తోట శివాలయం వద్ద పుణ్యస్నానమాచరించి అక్కడే రాత్రి బస చేస్తుండేదని, ఈ నెల 17న మోర్తోట వెళ్లిన ఆమె ఇంటికి తిరిగి రాలేదని ఆమె భర్త వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేసినట్టు వివరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు చెప్పారు.

In the Court of the II Additional Judicial First - Class Magistrate at NUZVID
C.C.No. 1433/2015

Between:
Valiveti Hema Sridhar ... Complainant
and
Jagarlamudi Siva Ram Prasad ... Accused

ఇందుమూలముగా నేను అనగా జాగర్లమూడి శివ రామ్ ప్రసాద్ అను నీకు తెలియచేయునది ఏమనగా వలివేటి హేమశ్రీధర్, U/s. 138 NI Act ప్రకారం నూజివీడు రెండవ అదనపు జుడిషియల్ ఫస్ట్ క్లాసు మెజిస్ట్రేట్ వారి కోర్టు, నూజివీడు నందు CC. No. 1433/2015 అను నెంబరు కేసు దాఖలు చేసియున్నారు. ఆ కేసునందు నీవు కోర్టు వారి ఎదుట సకాలములో హాజరు కాకపోవుట వల్ల NON BAILABLE WARENT ఇచ్చినారు. నీవు ఈ పేపరు ప్రకటన వెలువడిన నాటి నుండి 30 రోజులలోపు పై కోర్టు వారి ఎదుట నీవు హాజరు అయిన NBWనకు సంజాయిషీ ఇచ్చుకోవాల్సినదిగా నిన్ను కోర్టు వారు ఆదేశించటమైనది. లేని యెడల నీ పరోక్షములు తీర్మానించబడును. ఇందుమూలముగా తెలియచేయుచున్నాము.

నూజివీడు ఇట్లు: పల్లగాని రాంబాబు, న్యాయవాది,
ది. 19-04-2023 నూజివీడు, సెల్: 9848153188

వ్యక్తి అనుమానాస్పద మృతి



కొండమడుగుల రవీంద్రరెడ్డి మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ బిలాలుద్దీన్

దాచేపల్లి : మండలంలోని శ్రీనగర్ గ్రామంలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతిచెందాడు. గ్రామ సమీపంలోని పొలాల్లోని కాలువలో బుధవారం పడి ఉన్న మృతదేహాన్ని అదే గ్రామానికి చెందిన కొండమడుగుల రామిరెడ్డి కుమారుడు రవీంద్రరెడ్డి(37)గా గ్రామస్తులు గుర్తించారు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. రవీంద్రరెడ్డి సహజంగా మృతిచెందాడా.. లేక ఎవరైనా హత్య చేసి అక్కడ పడవేశారా అనే కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. రవీంద్రరెడ్డికి భార్య లక్ష్మీతిరుపతమ్మ, కుమార్తెలు తనుశ్రీ, జయశ్రీ ఉన్నారు. వ్యవసాయ కూలి పనులు చేసుకుంటూ జీవించే రవీంద్రరెడ్డి భార్యతో మనస్పర్థల కారణంగా శ్రీనగర్‌లోనే తల్లిదండ్రుల వద్ద ఉంటున్నాడు. మంగళవారం సాయంత్రం ఇంటి నుంచి రవీంద్రరెడ్డి వెళ్లి తిరిగిరాలేదు. బుధవారం ఉదయం పొలాలకు వెళ్తున్న రైతులు కాలువలో పడి ఉన్న మృతదేహాన్ని చూశారు. రవీంద్రరెడ్డిగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. తండ్రి రామిరెడ్డితోపాటుగా మరికొందరు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. రవీంద్రరెడ్డి శరీరంపై గాయాలు ఉన్నాయి. మృతదేహాన్ని కొంతదూరం ఈడ్చుకెళ్లిన ఆనవాళ్లు కూడా కనిపించాయి. వాహనంలో రవీంద్రరెడ్డి మృతదేహాన్ని ఇంటికి తెచ్చి అంత్యక్రియలకు ఏర్పాట్లు చేస్తుండగా పోలీసులకు విషయం తెలిసింది. గురజాల డీఎస్పీ జయరాం ప్రసాద్, సీఐ షేక్ బిలాలుద్దీన్, ఎస్‌ఐలు శివనాగరాజు, సంధ్యారాణి రవీంద్రరెడ్డి మృతదేహాన్ని పరిశీలించి శరీరంపై గాయాలు ఉన్నట్లుగా గుర్తించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. రవీంద్రరెడ్డిని ఎవరైనా హత్య చేసి అక్కడ పడవేశారా.. హత్య చేస్తే ఎవరు చేశారు అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. ఘటన స్థలంలో క్లూస్ టీం ఆధారాలు సేకరించింది.

వక్ఫ్ భూములకు ఆక్రమణల నుంచి విముక్తి కల్పించాలి

రెవెన్యూ అధికారులను ఆదేశించిన కలెక్టర్

నరసరావుపేట: జిల్లాలో అన్యాక్రాంతమైన వక్ఫ్ భూములను నెలరోజుల లోపల ఖాళీ చేయించి సంబంధిత శాఖకు అప్పగించాలని కలెక్టర్ ఎల్.శివశంకర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వక్ఫ్ పరిరక్షణ కమిటీ తొలి సమావేశం నిర్వహించారు. యడ్లపాడు మండలం వంకాయలపాడు, సొలస, వినుకొండటౌన్, నరసరావుపేట మండలం రావిపాడులలో వక్ఫ్ భూములు అన్యాక్రాంతమయ్యాయని, వాటిని వెంటనే విడుదల చేయించేందుకు అవసరమైన చర్యలు తీసుకుని ఆక్రమణలను తొలగించాలని ఆయన ఆదేశించారు.

శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము
వైకుంఠపురము – తెనాలి, గుంటూరు జిల్లా. ఫోన్ : 9491000731

ఆర్.సి నెం.ఎ2/02/2023 తేది.19.04.2023

సీల్డు టెండరు ప్రకటన

1. 2023-24 ప్రింటింగు మెటీరియల్ సప్లై చేయుటకు సీల్డు టెండర్లు కోరటమైనది. (టిక్కెట్టు బుక్స్, య.వి. ఫామ్సు, లెడ్జరు బుక్సు, క్యాషుబుక్సు వగైరా)
2. దేవస్థానము నందు గల సి.సి.కెమేరాలు నిర్వహణకు కొటేషన్సు కోరటమైనది.

ఇట్లు, కార్యనిర్వహణాధికారి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్టు టెండరు నోటీసు

ఆర్.ఓ.సి.నెం.928/2023/ఇ1 తేది.19-04-2023
నిట్ నెం: 07/జే.టి.ఓ./2023-24

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ - నగరపాలక సంస్థ సాధారణ నిధుల క్రింద మొత్తము 07 పనులకు ఈ దిగువ ఉదహరించిన తేదీలయందు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు పిలువబడినది.

మొత్తము పనులు: 07 నెం.లు	అంచనా వ్యయము రూ.47.60 లక్షలు
పని నెం: 01 నుండి 07 లకు :	
1 టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన ప్రారంభ తేదీ.	ది.20-04-2023 ఉ॥ 11.00 గం.ల నుండి
2 టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన చివరి తేదీ	ది.24-04-2023 ఉ॥ 11.00 గం.ల వరకు
3 ప్రైస్ బిడ్ తెరచు తేదీ.	ది.24-04-2023 మ॥02.00 గం.లకు

మిగతా వివరములకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్సైట్ http://www.apeprocurement.gov.in చూడగలరు. మొబైల్ నెం. 98499 07303

సం/- కమీషనరు, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ